“చిత్తశుధ్ధి (నైతిక నిష్ట, న్యాయవర్తన) లేని వానికి విశ్వాసం లేదు; మరియు (ఇతరులతో) తనకు ఉన్న ఒడంబడికను పాటించని వ్యక్తికి ధర్మం లేదు.”

అనస్ ఇబ్నె మాలిక్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ప్రవక్త (సల్లల్లాహు అలైహి
వసల్లం) మమ్ములను ఉద్దేశ్యించి ఎప్పుడు ప్రసంగించినా ఇలా అనకుండా ఎప్పుడూ లేరు: “చిత్తశుధ్ధి (నైతిక నిష్ట, న్యాయవర్తన) లేని వానికి విశ్వాసం లేదు; మరియు
(ఇతరులతో) తనకు ఉన్న ఒడంబడికను పాటించని వ్యక్తికి ధర్మం లేదు.”
[హసన్ హదీథు] [ఆహ్మద్ నమోదు చేసినారు:]

అనస్ ఇబ్నె మాలిక్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేస్తున్నారు: ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) రెండు విషయాలను ప్రస్తావించకుండా ఉపన్యాసం లేదా ఉపదేశాన్ని ఇవ్వడం చాలా అరుదు. మొదటిది: ఎవరి విషయంలోనైనా - అతని సంపద, లేదా అతని కుటుంబము విషయంలో ద్రోహం చేయాలనే తలంపు మనసులో ఉన్న వ్యక్తికి పూర్తి విశ్వాసం ఉండదు. రెండవది: ఇతరులతో తనకు ఉన్న, లేదా ఇతరులతో తాను చేసుకున్న ఒప్పందాలను, ఒడంబడికను పాటించని వ్యక్తికి సంపూర్ణమైన ధర్మము లేదు.

http://www.sunnah.global/hadeeth/te/show/66251